




దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 167 శుక్రవారం 20-06-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..


# భీకర యుద్ధం

## ఇజ్రాయెల్ ఆస్పత్రి, స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనంపై ఇరాన్ క్షిపణులు







- టెల్అవీవ్ శివార్లలో నష్టం.. ఒక్కరోజే 200 మందికి పైగా క్షతగాత్రులు
- ఇరాన్‌లోని అరాక్ భారజల ప్లాంట్‌పై ఇజ్రాయెల్ దాడులు
- నటాంజ్ అణుకేంద్రంపైనా.. ఇరాన్ క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్‌పై సైబర్ దాడి
- రూ. 785 కోట్లను కొల్లగొట్టిన ఇజ్రాయెల్ హ్యాకర్లు
- మిల్లీమీటర్ దూరంలో అణు విధ్వంసం.. రష్యా హెచ్చరిక
- ఇరాన్ దాడి భయంతో పశ్చిమాసియాలో అమెరికా వెనక్కి: రాయిటర్స్

**టెల్అవీవ్/టెహ్రాన్/న్యూఢిల్లీ, జూన్ 19:** ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం భీకరంగా మారుతోంది. బుధవారం అర్ధరాత్రి నుంచి గురువారం కడపటి వార్తలందేవరకు ఇరు దేశాల్లో యుద్ధ నష్టాలతో బీభత్సం కనిపించింది. ఇజ్రాయెల్‌లోని మౌలిక సదుపాయాలే టార్గెట్‌గా ఇరాన్.. అణు కార్యక్రమాలు, క్షిపణి యూనిట్లే లక్ష్యంగా ఇజ్రాయెల్ పరస్పరం క్షిపణి దాడులు జరిపాయి. ఇరాన్ జరిపిన దాడుల్లో ఇజ్రాయెల్‌లోని బీర్షేబాలో ఉన్న అతిపెద్ద(వెయ్యి పడకలు) ఆస్పత్రి సోరొకా దెబ్బతింది. బుధవారం ఈ ఆస్పత్రిలోని ఒక భాగం(సర్జికల్ బ్లాక్)లో ఉన్న రోగులను ఇజ్రాయెల్ ప్రభుత్వం వేరే బ్లాకుకు తరలించింది. సరిగ్గా ఖాళీ చేసిన బ్లాక్‌పై ఇరాన్ క్షిపణులు పడ్డట్లు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస(ఐడీఎఫ్) వెల్లడించింది. ఈ ఆస్పత్రిలో 45 మంది గాయాలపాలవ్వగా.. వేర్వేరు ప్రాంతాల్లో గురువారం జరిగిన దాడుల్లో క్షతగాత్రుల సంఖ్య 200లకు పైగా ఉన్నట్లు వివరించింది. ఆస్పత్రి సమీపంలోని ఓ పాఠశాల, టెల్అవీవ్‌లోని ఇజ్రాయెల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనంపైనా ఇరాన్ దాడులు జరిగాయి. జనావాసాలను ఇరాన్ టార్గెట్‌గా చేసుకోవడంతో.. ఇజ్రాయెల్ ప్రతిదాడి చేపట్టింది. అరాక్ భారజల రియాక్టర్ ప్రాంగణంలో పనిచేసే కార్మికులు, పరిసరాల్లో ఉండే పౌరులు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలంటూ పర్షియా భాషలో ఐడీఎఫ్ హెచ్చరికలు జారీ చేసింది. గంట తర్వాత ఇజ్రాయెల్ వైమానికదళం భారజల రియాక్టర్‌పై విరుచుకుపడింది.

### టెల్అవీవ్‌కు భారీ నష్టం

బుధవారం అర్ధరాత్రి నుంచి ఇరాన్ జరిపిన క్షిపణిదాడుల్లో టెల్అవీవ్‌కు భారీ నష్టం జరిగింది. "గురువారం ఉదయం వరకు ఇరాన్ 30 బాలిస్టిక్ క్షిపణులు, 17 యూఏవీలను ప్రయోగించింది. వాటిల్లో ఒక క్షిపణి క్లస్టర్‌బాంబులను జారవిడిచింది. టెల్అవీవ్‌లోని జనావాసాలనే ఇరాన్ టార్గెట్‌గా చేసుకుంటోంది. ఈ భూమ్మీద బతకడానికి ఖమేనీ ఏమాత్రం అర్హుడు కాదు" అని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కాట్జ్ వ్యాఖ్యానించారు. జనావాసాలు, ఆస్పత్రులను టార్గెట్‌గా చేసుకుంటూ.. ఇరాన్ యుద్ధ నేరాలకు పాల్పడుతోందంటూ మండిపడ్డారు. ఇరాన్ క్షిపణులు గుష్‌డాన్, నెగెవ్, రామత్‌గాన్, హొలోన్, టెల్అవీవ్ ప్రాంతాలను తాకినట్లు ఐడీఎఫ్ తెలిపింది. "సోరొకా ఆస్పత్రి, స్టాక్ ఎక్స్ఛేంజ్ భవనాలకు భారీ నష్టం సంభవించింది. టెల్అవీవ్, రామత్‌గన్, హొలోన్‌లో జనావాసాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. ఈ యుద్ధంలో ఇప్పటి వరకు 5 వేల మంది నిరాశ్రయులయ్యారు. క్షతగాత్రుల సంఖ్య 650కి పెరిగింది" అని వివరించింది.

### టెహ్రాన్‌పై భీకర దాడులు

యుద్ధం ఏడోరోజైన గురువారం ఇరాన్‌లో అరాక్‌లోని భారజల రియాక్టర్ కేంద్రాన్ని, మధ్య, పశ్చిమ టెహ్రాన్‌లలోని ఆయుధ డిపోలు, క్షిపణి లాంచర్లు, ఇతర సైనిక లక్ష్యాలను ధ్వంసం చేసినట్లు ఐడీఎఫ్ తెలిపింది. కరాజ్‌లో వైమానిక స్థావరాలపైనా దాడులు జరిగినట్లు ఇరాన్ మీడియా వెల్లడించింది. ఇక ఇజ్రాయెల్ అనుకూల హ్యాకర్ల బృందం 'ప్రిడేటరీ స్పారో' ఇరాన్‌లోని అతిపెద్ద క్రిప్టో కరెన్సీ ఎక్స్ఛేంజ్ 'నోబిటెక్స్'పై పంజా విసిరి.. రూ.785 కోట్లను కొల్లగొట్టింది. కాగా ఇరాన్‌లో 639 మంది మరణించారని, 1,329 మంది క్షతగాత్రులయ్యారని మానవ హక్కుల సంఘాలు వెల్లడించాయి. ఇరాన్‌లో మూడో రోజూ ఇంటర్నెట్ పనిచేయలేదు. యుద్ధాన్ని కవర్ చేస్తున్న జర్నలిస్టులు సైతం వెబ్ ఎడిషన్లకు అప్‌డేట్స్ ఇవ్వలేకపోయారని తెలుస్తోంది.

# 4 రోజులు.. రూ.6,405 కోట్లు!

## 62.47 లక్షల మంది రైతులకు నగదు బదిలీ పూర్తి

## శరవేగంగా రైతుభరోసా చెల్లింపులు



**హైదరాబాద్, జూన్ 19:** రైతువేదికల ప్రారంభోత్సవం సందర్భంగా ప్రకటించిన మేరకు రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా రైతు భరోసా చెల్లింపులు చేస్తోంది. 9 రోజుల్లో రూ.9,000 కోట్లు జమచేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినమేరకు ఆర్థిక శాఖ వాయువేగంతో రైతుల ఖాతాల్లో నిధులు జమ చేస్తోంది. నాలుగు రోజుల్లోనే 62.47 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,405 కోట్లు జమచేసినట్లు ప్రభుత్వం వెల్లడించింది. గురువారం నాటికి ఐదెకరాల వరకు భూములున్న రైతులకు రైతుభరోసా పంపిణీ చేశారు. కోటిన్నర ఎకరాలకు ఎకరానికి రూ.6 వేల చొప్పున చెల్లించేందుకు రూ.9 వేల కోట్ల నిధులు అవసరం. జూన్‌లో రైతుభరోసా కోసం ప్రభుత్వం నిధుల సమీకరణ మొదలు పెట్టింది. రిజర్వుబ్యాంకు నుంచి కొంత అప్పుతోపాటు ఇతరత్రా ఆదాయ వనరుల ద్వారా నిధులు సమకూర్చుకుంది. ఈనెల 16నఆచార్య జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయంలో నిర్వహించిన రైతునేస్తం కార్యక్రమ వేదిక నుంచి వానా కాలం రైతుభరోసా చెల్లింపు ప్రక్రియను ప్రారంభించారు.తొలి రోజు రెండెకరాల వరకు, రెండో రోజు మూడెకరాల వరకు, మూడో రోజు నాలుగెకరాల వరకు, నాలుగో రోజు ఐదెకరాల వరకున్న రైతులకు రైతుభరోసా చెల్లింపులు పూర్తిచేశారు. ఇప్పటివరకు 62.47 లక్షల మంది రైతులకు రూ.6,405 కోట్లు చెల్లించినట్లు వ్యవసాయ శాఖ గురువారం వెల్లడించింది. రాష్ట్రంలో కోటిన్నర ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా... కోటి ఎకరాల పైచిలుకు విస్తీర్ణానికి చెల్లింపులు పూర్తయ్యాయి. మరో 50 లక్షల ఎకరాలకు ఐదారు రోజుల్లో చెల్లింపుల ప్రక్రియ పూర్తయ్యే అవకాశాలున్నాయి. ప్రభుత్వం ఈసారి ఎలాంటి పరిమితులు విధించడంలేదు. సాగు భూముల జాబితాలోని మొత్తం విస్తీర్ణానికి రైతుభరోసా చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించారు. అదునుచూసి ప్రభుత్వం పెట్టుబడి సాయం అందిస్తుం డటంతో రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నట్లు వ్యవసాయశాఖ తెలిపింది. రికార్డుస్థాయిలో రైతుల ఖాతాల్లో నిధులు జమచేస్తున్నట్లు పేర్కొంది. కాగా ఎలాం టి పరిమితులు విధించ కుండా రైతులందరికి రైతుభరోసా చెల్లిస్తామని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఈ పెట్టుబడి సాయా న్ని రైతులు వానాకాలం పంటల సాగు ఖర్చులకు వినియోగించుకోవాలని సూచించారు.

## నేడు తెలుగు రాష్ట్రాల్లో

# నక్సల్స్ బంద్

### ఎన్‌కౌంటర్లను నిరసిస్తూ మావోయిస్టు పార్టీ పిలుపు

### కొత్తగూడెంలో 12 మంది నక్సల్స్ లొంగుబాటు



**చర్ల/కొత్తగూడెం/టేకుమట్ల, జూన్ 19:** మావోయిస్టు నేతలు నంబాల కేశవరావు, సుధాకర్, భాస్కర్ ఎన్‌కౌంటర్లను నిరసిస్తూ తెలంగాణ మావోయిస్టు పార్టీ శుక్రవారం తెలుగు రాష్ట్రాల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు కొద్దిరోజుల క్రితమే జగన్ పేరుతో ఓ లేఖను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఛత్తీసగఢ్–ఏపీ సరిహద్దుల్లో కేంద్ర బలగాలు పహారా కాస్తున్నాయి. మరోవైపు.. మావోయిస్టు పార్టీలో వివిధ క్యాడర్లలో పనిచేస్తున్న 12 మంది దళసభ్యులు గురువారం భద్రాద్రికొత్తగూడెం ఎస్పీ రోహిత్‌రాజ్ ఎదుట లొంగిపోయారు. ఎస్పీ తక్షణ సహాయం కింద వారికి రూ.25 వేల చొప్పున నగదును అందజేశారు. కాగా, ఏపీలో ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన భూపాలపల్లి జిల్లా వెలిశాల గ్రామానికి చెందిన మావోయిస్టు అగ్రనేత గాజర్ల రవి మృతదేహం కోసం కుటుంబ సభ్యులు ఏపీలోని రంపచోడవరం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లారు. గురువారం రవి మృతదేహాన్ని చూపించకపోవడంతో కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరకు గురువారం సాయంత్రం రవి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు చూపించి పోస్టుమార్టానికి తరలించినట్లు సమాచారం. శుక్రవారం ఉదయం వెలిశాలలో రవి అంత్యక్రియలు నిర్వహించే అవకాశం ఉంది.

## సీఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్

# తిరుగుబాటు బావుట

### పదివేల కోట్ల ప్రభుత్వభూమిని ప్రైవేట్ కాంట్రాక్టర్ కబ్జాకు సహకరించారని హైకోర్ట్ లో పిల్






"కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయా! సీఎం రేవంత్ రెడ్డి స్పీడుకు కళ్లెం వేసే ఇంకో వర్గం అదును కోసం చూస్తోందా, కాంగ్రెస్ లో కూడా మా శ్రేయోభిలాషులు ఉన్నారంటూ ఇటీవల పదేపదే కెసిఆర్ లీకులు ఇస్తున్న మాటలు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయా! కాంగ్రెస్ లో కూడా టీ ఆర్ఎస్ కోవర్టులు ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డికూడా అంచనాకు వచ్చారా! కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా రగిలి రగిలి సెగలై అసమ్మతి ఇప్పుడు విస్పోటనమై పేలుతోందా, అంటే జరిగే రాజకీయ సమీకరణాలను, పరిణామాలను గమనిస్తే పక్కా నిజమే అని తెలుస్తోంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా

# పోటీ చేస్తా

### అజారుద్దీన్



**బంజారాహిల్స్, జూన్ 19:** జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా తానే పోటీ చేస్తానని క్రికెటర్, పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యుడు మహ్మద్ అజారుద్దీన్ చెప్పారు. గురువారం బంజారాహిల్స్‌లోని తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేశానని, చివరి క్షణంలో పార్టీ టికెట్ ఇచ్చినప్పటికీ ఆఖరి వరకు పోరాడానని, తక్కువ ఓట్లతో ఓడిపోయానని తెలిపారు. ఆ తరువాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక ఓట్లు జూబ్లీహిల్స్ అసెంబ్లీ పరిధి నుంచే కాంగ్రెసకు వచ్చాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ బలోపేతం కోసం ఏడాదిన్నర కాలంగా పని చేస్తున్నామని, ఇప్పటికీ పలుమార్లు బూత్ స్థాయిలో, డివిజన్ స్థాయిలో సమావేశాలు నిర్వహించామని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ చాలా బలంగా ఉందని, ఉప ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోనే ఉన్న కొంతమంది వ్యక్తులు కావాలని సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు రాయిస్తున్నారని, తనకు టికెట్ ఇవ్వడంలేదని ప్రచారం చేస్తున్నారని, ఈ విషయాన్ని కూడా తాను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లానని ఆయన తెలిపారు.

# ఆదర్శ కమ్యూనిస్టు నేత ఆకుల లక్ష్మయ్య

## 19వ వర్ధంతి సభలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ కొనియాడారు



**తొలి సమయం, మహబూబాబాద్ జూన్19:** ఆదర్శ కమ్యూనిస్టు నేత కామ్రేడ్ ఆకుల లక్ష్మయ్య స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకపోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆకుల లక్ష్మయ్య గారి 19 వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆకుల లక్ష్మయ్య చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య, ఆకుల రాజు పూలమాలవేసి రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళు లర్పించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ నాడు మహబూబాబాద్ తాలూకాలో సిపిఎం పార్టీ అభివృద్ధికి తన ఇల్లే పార్టీ కార్యాలయంగా మార్చి, పార్టీ నిర్మాతల్లో ఒకరిగా పార్టీని విస్తరింప చేశారు. చివరి కంటూ ఎర్ర జెండా ఆశయానికి కట్టుబడి ఆదర్శ నేతగా ఆకుల లక్ష్మయ్య గారు కొనసాగారని కొనియాడిరు. ఓంకార్ పార్టీని వీడిన అనంతరం సిపిఎం పార్టీ పునర్నిర్మాణంలో ఆకుల లక్ష్మయ్య గారి కృషి ఎనలేనిదని అన్నారు. అనేక ఆటుపోట్లు, బూర్జువా పార్టీల, పోలీసు నిర్బంధాలు పార్టీ పై దాడులు తీవ్ర నిర్బంధాల మధ్య మానుకోటలో సిపిఎం పార్టీని నిర్మించిన నాయకుల్లో ఆకుల లక్ష్మయ్య గారు ఒకరు అని అన్నారు. కార్యకర్తకు కష్టం వచ్చిందంటే పోలీసు నిర్బంధమైన క్యాడర్కు ధైర్యాన్ని ఇచ్చి వెన్ను తట్టి నిలబెట్టే వారని అన్నారు. కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా పార్టీ కర్తవ్యాలే తన ప్రధాన కర్తవ్యం గా పయనించారని అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కొరకు తన కుటుంబాన్ని సైతం ఆ సిద్ధాంత బాటలో నడిపించారని అన్నారు. పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు కావాలని జరిగిన పోరాటంలో కూడా లక్ష్మయ్య కీలకపాత్ర పోషించారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటమే లక్ష్మయ్య గారికి మనమిచ్చే నిజమైన నివాళి అని వారు స్ఫూర్తితో ప్రజా పోరాటాలను ముందుకు తీసుకొని పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుల సమ్మెట రాజమౌళి, సిపిఎం పార్టీ పట్టణ నాయకులు కుమ్మరి కుంట్ల నాగన్న, దేవత హేమ నాయక్ చాగంటి భాగ్యమ్మ ఎర్ర శ్రీనివాస్ పులుగుజ్జు వెంకన్న మందుల మహేందర్ మేకల వీరేష్ దేవేందర్ సైదులు ముస్తప కోటి నాయక్ మచ్చ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపకుల ఆవేదనను అర్థం చేసుకునేదేవరు?



**తొలి సమయం కొడకండ్ల జూన్ 19** దేవరుప్పుల (లోకల్ గైడ్) అతిథిఅధ్యాపకులు తమ ఉద్యోగాల రెన్యువల్ కు ఆశగా వేచి చూస్తున్నారు. జూన్ 1 నుండి ఇంటర్ తరగతులు ప్రారంభమైన ఇప్పటివరకు ప్రభుత్వం నుండి ఆదేశాలు రాకపోవడంతో వారి పరిస్థితి అయోమయంగా మారింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉమ్మడి రాష్ట్రంలో 2012 వరకు కాంట్రాక్టు వ్యవస్థలోకి అధ్యాపకులను తీసుకున్నారు. ఆ తర్వాత కాంట్రాక్టు వ్యవస్థలోకి తీసుకోవడం ఆపేసి అతిథి అధ్యాపకులంటూ పిరియడ్ వ్యవస్థను 2013లో అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చింది. కళాశాలలో పదవీ విరమణ పదోన్నతులతో ఖాళీలను అతిథి అధ్యాపకులతో భర్తీ చేసుకుంటూ వస్తున్నారు. తాజాగా గత ఏడాది ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో 1254 జూనియర్ అధ్యాపక పోస్టులను భర్తీ చేసింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం 430 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1654 మంది అతిథి అధ్యాపకులుగా గత సంవత్సరం వరకు కొనసాగారు. గత సంవత్సరం జూనియర్ అధ్యాపకుల భర్తీ ప్రక్రియలో 1250 మంది అధ్యాపకులను ప్రభుత్వం భర్తీ చేసింది. దీనివల్ల ఒకేషనల్ గ్రూపులలో 350 మంది అతిథి అధ్యాపకులు, జనరల్ గ్రూపులో 150 మంది అతిథి అధ్యాపకులు మాత్రమే రాష్ట్రవ్యాప్తంగా మిగిలారు. ప్రస్తుతం 20 నూతన జూనియర్ కళాశాలలు అదనముగా రావడం వల్ల వీటిలో 200 మంది అతిథి అధ్యాపకులు బోధించే అవకాశం ఉంటుంది. కాబట్టి త్వరగా నూతన అతిథి అధ్యాపకులను తీసుకొవాలి. అని వారు తమ ఆవేదన వ్యక పరిచారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్స్ పెంచుటకు కీలకంగా మారినారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అ ధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు 12 నెలల జీతం అందిస్తామని ప్రకటించింది. నెలకు 42 వేల జీతం అందిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం ద్వారా అతిథి అధ్యాపకులందరూ ఆనందాన్ని వ్యక్తపరచడం జరిగింది. కానీ ఇప్పటికీ ఇది అమలులోకి రాకపోవడంతో అధ్యాపకుల కుటుంబాల్లో ఆర్థిక ఇబ్బందులు ఉండడం ద్వారా కుటుంబం గడవడం ఇబ్బందిగా మారింది. విద్యను అందించే అధ్యాపకులు తమ పిల్లలకు సరైన విద్యను అందించలేకపోతున్నామని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా అతిథి అధ్యాపకులు ఏ రాజకీయ పార్టీ గెలిచినా ఓడిపోయేది అతిథి అధ్యాపకులే అని తమ ఆవేదనను వ్యక్తపరిచారు. గత సంవత్సరం పని చేసిన నాలుగు నెలలకు జీతం రాక అధ్యాపకులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇకనైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మేల్కొని అధ్యాపకులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) వైస్ ప్రెసిడెంట్, ఝాన్సి రాజేందర్ రెడ్డి

**తొలి సమయం పాలకుర్తి జూన్ 19** పాలకుర్తి మండల కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు..ఈ సందర్భంగా ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ..రాహుల్ గాంధీ గారు నిజాయితీ, ధైర్యం, ప్రజా సంక్షేమం పట్ల గల నిబద్ధతకు ప్రతీక. భారత రాజకీయాల్లో ఆయన పాత్ర అపూర్వమైనది. యువతకు ఆదర్శంగా నిలిచేలా ఆయన నడిచిన మార్గం, పోరాటం ప్రేరణ కలిగించేవిగా ఉంది, అని పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యకాహులు, పట్టణ అధ్యక్షులు, పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా రాహుల్ గాంధీ గారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు..ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ "దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరంగా పోరాడుతున్న రాహుల్ గాంధీ నాయకత్వం కాంగ్రెస్ పార్టీకి శక్తినిస్తుంది. ఆయన పట్ల ఉన్న ప్రేమను ఈ జన్మదిన వేడుకల ద్వారా వ్యక్తం చేయడం మన బాధ్యత," అని పేర్కొన్నారు..వేదికపై నాయకులు 'జై రాహుల్ గాంధీ', 'కాంగ్రెస్ జిందాబాద్' అనే నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. చివరగా రాహుల్ గాంధీ గారికి దీర్ఘాయుష్షుతో కూడిన విజయవంతమైన రాజకీయ జీవితం కలగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని ముగించారు..



# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో - పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్



తొలి సమయం దంతాలపల్లి జూన్ 19 దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ భట్టు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాయభేరి ఎంపీ పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సంపెట రాము గౌడ్ ఏఎంసీ డైరెక్టర్ కొమ్మువాసు. జిల్లా నాయకులు లింగారెడ్డి. కొమినేని రవీందర్ కొత్త కొమురెల్లి. మండల యూత్ అధ్యక్షులు సంపెట సురేష్ గౌడ్. మండల నాయకులు మాజీ ఎంపిటిసి నెమ్మది యాకన్న. %ూఖ% జానీపాష. వెలిశాల శంకర్. దుండి వెంకటేశ్వర్లు. వెంకటనారాయణ గౌడ్. నెల్లూరు రవి. గ్రామ పార్టీ అధ్యక్షులు. ఎల్లు శ్రీనివాస్ రెడ్డి. గుండగాని సైదులు గౌడ్. మల్లంశీను. దైద వెంకన్న. యూత్ కాంగ్రెస్ మండల జనరల్ సెక్రటరీలు. చెరుకుపల్లి వంశీ. బానోత్ మహేష్. కారు పోతుల జంపన్న. కారు పోతుల అనిల్. మంగి సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు 22 గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొలి సమయం రాయపర్తి జూన్ 19**

రాయపర్తి మండలంలో 5.81 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన ఒకే రోజు 22 గ్రామాల్లో భూమి పూజలు చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రతి గ్రామానికీ మౌలిక వసతులు, ప్రతి పేదకీ న్యాయం జరిగేలా చూస్తా పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి , గత వారం రోజులుగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో అభివృద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. తాజాగా రాయపర్తి మండలంలో ఒక్కరోజే సుమారు ?5 కోట్లు 81 లక్షల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ, పలు గ్రామాల్లో భూమిపూజలు నిర్వహించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమాలు ఉదయం 7:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకూ నిరంతరాయంగా కొనసాగాయి. ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ జరగడంతో ప్రజల ముఖాలలో ఆనందం వెల్లివిరిసింది. గ్రామస్థులు పెద్దఎత్తున హాజరై ఎమ్మెల్యే కి జేజేలు పలికారు..శంకుస్థాపన చేసిన ముఖ్యమైన అభివృద్ధి పనుల వివరాలు సీసీ రోడ్లు %ం% డ్రైన్లు %- ?%1 కోటి 97 లక్షలు (రాయపర్తి మండలంలోని అనేక గ్రామాల్లో, రాయపర్తి%-%పెరికవేడు రోడ్డులో సెంట్రల్ లైటింగ్ %ం% రోడ్డు నిర్మాణం %- ?%3 కోట్లు, అంగన్వాడీ భవనాలు పోతిరెడ్డిపల్లి %- ?%12 లక్షలు, కొత్తూరు %- ?%12 లక్షలు, హెల్త్ సెంటర్ %-% కాంట్రపల్లి గ్రామం %- ?%20 లక్షలు, గ్రామ పంచాయతీ భవనాలు, కాంట్రపల్లి %- ?%20 లక్షలు, మైలారం %- ?%20 లక్షలుఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..పల్లెల అభివృద్ధి చెందాలి అంటే మౌలిక వసతులు ప్రాధాన్యం. రోడ్లు, డ్రైన్లు, పంచాయతీ భవనాలు, ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీలు %-% ఇవన్నీ ప్రజల జీవిత నాణ్యతను మెరుగుపరుస్తాయి. ఈ కార్యక్రమాలన్నీ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న ప్రగతి సంకల్పాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ప్రజా ప్రభుత్వంగా ప్రతీ పేద కుటుంబానికి, ప్రతీ గ్రామానికి అందుబాటులో ఉండాలన్నదే మా లక్ష్యం. నాలో ప్రజల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనంగా ఈ అభివృద్ధి శంకుస్థాపనలు నిలుస్తాయి. పాలకుర్తి నియోజ కవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిది ద్దేందుకు కృషి కొనసాగుతుంది, అని వారు అన్నారు..ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. అభివృద్ధి పనుల ప్రారంభంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ఒకే రోజు కార్యక్రమం రాయపర్తి మండల అభివృద్ధిలో చరిత్రాత్మక ఘట్టంగా నిలిచింది..

## భూముల సమస్యల పరిష్కారానికి

# భూభారతి చట్టం ఒకటే మార్గం

### మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి

### ఎమ్మార్వో సిహెచ్ సుధాకర్



**తోలిసమయం, ఇల్లందు. జూన్, 19.** తెలంగాణలోని భూముల సమస్యల పరిష్కారం కొరకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని గుర్తించి సులభంగా పరిష్కరించే విధానానికి నాంది పలుకుతూ తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, ఈ చట్టమైన అనేక ప్రయోజనాలు ఉన్నాయని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు. భూభారతి చట్టంపై అవగాహన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం కామేపల్లి ఎమ్మార్వో సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో గురువారం నాడు అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ అనేక అంశాలు ప్రస్తావించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి చట్టం లోప భూయిష్టంగా ఉందని, దీనివల్ల రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, రైతుల ప్రయోజనాలు కాపాడటానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం హయాంలోొంవెన్యూ, చట్టాన్ని అన్ని అంశాలను పరిశీలించి తీసుకువచ్చిందని, ఈ చట్టాన్ని ప్రతి ఒక్కరి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు, అనేక సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న గ్రామకంఠం సమస్యలు, పెండింగ్లో ఉన్న సాదా బైనామాల సమస్యలు పరిష్కరించి క్రమబద్ధీకరించటం, ప్రతి వ్యక్తికి ఆధార్ నెంబర్ లాగా వారి భూమికి కూడా భూదార్ నెంబర్ కేటాయిస్తారని, కొత్తగా పాస్ బుక్కులు జారీ చేస్తారని, ప్రతి సర్వే నెంబర్ కు గూగుల్ మ్యాప్ ద్వారా టాగింగ్ చేసి భూమి సరిహద్దులను కూడా నిర్ణయించే అవకాశం ఉంటుందని, దీనివలన భూమి ఆక్రమించబడడం గాని, తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడా నికి కూడా ఎలాంటి అవకాశం ఉండదని భూ సమస్య పరిష్కారాలు కోర్టులకు వెళ్లకుండా ఎమ్మార్వో ఆర్డీవో కలెక్టర్ స్థాయిలలో 60 రోజులలో పరిష్కారం అయ్యే అవకాశం ఉందని, చట్టం పారదర్శకంగా ఉంటుందని వివరించారు .ఈ కార్యక్రమం లో ఆర్ ఐ. సక్రు, కొండాయిగూడెం పీఏసీఎస్ కార్యదర్శి ముత్తయ్య, కామేపల్లి కార్యదర్శి నాగయ్య, బానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య ధనియాకుల హనుమంతరావు కొమ్మినేని శ్రీను, అంబడిపూడి సత్యనారాయణ, ముత్యాల వెంకటేశ్వర్లు, పల్లె ఉపేందర్ తిరుమల కొండ బాబు రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని ఇల్లందులో

# మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన-టి యు సి ఐ

### 600 మంది ప్రతినిధులతో మహాసభ




**తొలిసమయం, ఇల్లందు.జూన్, 19.** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జూన్ 21, 22 తేదీలలో నిజామాబాదులో జరుగు మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ, గురువారం ఇల్లందులో టియుసిఐ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ప్రదర్శన, జిసిసి కార్యాలయం నుండి గోవింద్ సెంటర్ కొత్త బస్టాండ్ సెంటర్ వరకు కొనసాగింది. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్లో ఏరియా అధ్యక్షులు పాయం వెంకన్న అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య జిల్లా సహాయ కార్యదర్శి, షేక్ యాకుబ్ షావలి, ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ జూన్ 21న నిజామాబాద్ లో భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని ఈసభలో టియుసిఐ జాతీయ అధ్యక్షులు అభ్రీష్ పటేల్, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వనమాల కృష్ణ, కే సూర్యం ఎస్ఎల్ పద్మ తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. ఈ సభలకు అన్ని రంగాల కార్మికులు కదిలి రావాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశంలో35 కోట్ల మంది కార్మికులకు సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాలు అమలు కావట్లేదని వారి ఆరోపించారు, ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదానికి, అంబానీలకు కట్టబెట్టడానికి మోడీ ప్రభుత్వం పూనుకున్నదని దేశీయ పరిశ్రమలు దెబ్బతీసే విధానాలకు వ్యతిరేకంగా ఈ మహాసభలో చర్చించుకొని భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాల నిర్వహణ కోసం జరిగే ఈమహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు, జూన్ 22న తెలంగాణ వ్యాప్తంగా ఎన్నుకోబడిన 600 మంది ప్రతినిధులతో మహాసభ ప్రారంభమవుతుందని వారు తెలిపారు, ఈ ప్రదర్శనలో, టి యు సి ఐ ఏరియా నాయకులు బొల్లి సీతారాములు బోళ్ళ రవి, హమాలి యూనియన్ అధ్యక్షులు గట్టు ఎలేందర్, బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు వీరన్న పిల్లి మల్లేష్, వేముల గురునాథం, దుర్గ మహేష్ సదా, మోటం సంపత్, చంద్ర మౌళి, సందీప్, వెంకటేష్ బాలాజీ నందు, భాజ్య శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కర్మకు హాజరైన మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**తొలిసమయం, ఇల్లందు.జూన్, 19.** కారేపల్లి మండల పరిధిలోని ,గెట్ రెలకాయలపల్లి మాజీ సర్పంచ్ బాణోత్ సక్రాం భార్య బాణోత్ సరోజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం సరోజ దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాళులర్పించిన వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ . ఈకార్యక్రమంలో వారి వెంట వైరా నియోజకవర్గ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ మాలోత్ శకుంతల కిషోర్, మాజీ జడ్పీటీసీ లు వాంకుడొత్ జగన్ నాయక్, ఉన్నం వీరేందర్, బాదవత్ బుజ్జి, మాజీ వైస్ ఎంపీపీ రావురి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ ధరవత్ మంగిలాల్, సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ లు అడ్డగోడ ఐలయ్య, బాణోత్ హీరాలాల్, మాజీ ఎంపీటీసీ లు ధరవత్ పాండ్య నాయక్, ధర్మసోత్ శంకర్, మాజీ సర్పంచ్ లు లకవత్ లక్ష్మణ్, బాణోత్ శంకర్, భూక్య రంగారావు, రాంజీ, బాణోత్ మారు సక్క, భూక్య రమణ, నాయకులు అడపా పుల్లారావు, అజ్మీర వీరన్న, బాణోత్ సురేష్, ఇల్లందు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, కాంగ్రెస్ నాయకులు బాణోత్ రామ్మూర్తి, ఇమ్మడి తిరుపతి రావు, మెదరి టోనీ,



బాణోత్ రాందాస్, కడియాల సుధాకర్, చందవత్ వినోద్, అజ్మీర వీరు, తోగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 19** కొత్తగూడెం లోక్ సభ ఫ్లోర్ లీడర్, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ జన్మదినం వేడుకలు కొత్తగూడెం విద్యానగర్ లోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, పెదబాబు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై, రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కొనియాడారు. అనంతరం కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సందర్భంగా భారత దేశ భవిష్యత్ ఆశా జ్యోతి రాహుల్ గాంధీ అని, త్యాగాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు ప్రధాన మంత్రి పదవి అవకాశం వచ్చినా దేశం కోసం పార్టీ కోసం పనిచేస్తున్నారనీ పేర్కొన్నారు. దేశంలో ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదని, ప్రతిపక్ష నాయకుడుగా, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగడుతూ రాహుల్ గాంధీ ప్రజల ఆశాజ్యోతిగా ఉన్నారన్నారు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్ర ద్వారా దేశ ఐక్యత కోసం అసాధారణ కృషి చేశారని ప్రశంసించారు. ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా సుమారు 4000 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసిన రాహుల్ నాయకత్వం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ యాత్ర దేశంలోని వివిధ వర్గాల ప్రజలను ఒకతాటిపైకి తెచ్చిందని, రాహుల్ నాయకత్వంలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కాంగ్రెస్ నాయకులు బాలపాసి, సుజాతనగర్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్ తలుగు అనిల్, రావి రాంబాబు, ఆకునూరి కనకరాజు, గొల్ల శ్రీను, జానీ భాయ్, పోస్ట్ ఆఫీస్ వాసు, మహిళ నాయకులు హైమవతి, జోగు రమాదేవి, ఆకునూరి సుప్రియ, కాశబోయిన గాయత్రి యూత్ కాంగ్రెస్ శ్రేణులు గులాం మతిన్, రామ్మూర్తి, ప్రణయ్, పవన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ : ఐవైసి జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

### వలస ఆదివాసీగూడెంలో రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 19** కొత్తగూడెం చుంచుపల్లి మండలం, పెనగడప పంచాయతీ పాలవాగు ఛత్తిస్ ఘడ్ వలస ఆదివాసీ గూడెంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆదివాసీలకు బియ్యంతో పాటుగా నిత్యావసర సరుకులు, కూరగాయలు, దోమతెరలు, పిల్లలకు బిస్కెట్లు పంపిణి చేశారు. పెనగడప పి. హెచ్.సి సిబ్బంది సహకారంతో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు దేశాన్ని విచ్ఛిన్నకర శక్తులు పాలిస్తున్నాయని కులం పేరిట మతం పేరిట చిచ్చు పెడుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని అపహస్యం పాలు చేస్తు, అదేవిధంగా దేశ సంపదను విచ్ఛిన్నకర శక్తుల చేతిలో పెడుతున్నారని చీకటి కార్తీక్ విమర్శించారు. దేశాన్ని ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు భారత్ జోడోయాత్ర చేపట్టి దేశానికి ఒక దిక్సూచిగా నిలిచారని కొనియాడారు. భవిష్యత్తులో భారత దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు రాహుల్ గాంధీ లాంటి వారు ఎంతో అవసరమని, రాహుల్ గాంధీ కుటుంబం ఎన్నో త్యాగాలను చేసి ఈ దేశాన్ని కాపాడుకుంటుందని త్యాగాల మయమైన ఈ కుటుంబాన్ని ప్రజలు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, రాహుల్ గాంధీ లాంటి నిస్వార్ధపరులైన వారు ఈ దేశాన్ని ఏలితేనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బలంగా కోరుకుంటున్నారని రాహుల్ గాంధీ దేశ ప్రధాని కావడం ఖాయం అని స్పష్టం చేశారు. మతిన్, రామ్మూర్తి, పవన్, ప్రణయ్, చుంచుపల్లి, సుజాతనగర్ మండల యూత్ అధ్యక్షులు అంతడపుల శివ కుమార్, వాంకుడోత్ శివ, టౌన్ వైస్ ప్రెసిడెంట్ సాయి ప్రకాష్, కాశబోయిన గాయత్రి, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి మండల ఉపాధ్యక్షులు మాలోత్ శివ, గడ్డిగుట్ట నరేష్, యూత్ కాంగ్రెస్ సభ్యులు జీడీ సందీప్, మహేష్, మౌనిష్, లెనిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో స్కూల్ ఫీజుల మోత

### ఇల్లందు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




**తొలిసమయం, ఇల్లందు.జూన్19.** పట్టణం లో ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టానుసారంగా అడ్డగోలుగా వసూలు చేసే ఫీజులు భయ పెడుతున్నాయి. వేలకు వేలు డొనేషన్లు, పుస్తకాలు, పెన్నులు, నోట్ బుక్‌లు, టైలు, దాంతోపాటు కొత్తగా మెయింటెనెన్స్ చార్జీలు అంటూ ప్రైవేటు పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చేశాయి. జిల్లాలో ప్రైవేటు స్కూళ్లలో స్థాయిని బట్టి విద్యార్థుల నుంచి ఫీజులను వసూలు చేస్తున్నారు.. ఇదే కాక కొత్తగా స్కూల్ మెయింటెనెన్స్ చార్జీలు కూడా అధిక మొత్తంలో మోసం చేస్తున్నారు.. జిల్లా స్థాయి అధికారులు వెంటనే స్పందించి పిల్లల తల్లిదండ్రుల ఈ అధిక ఫీజుల విషయంలో తగిన న్యాయం చేయాలని కోరుతున్నాం.


## పంచాయతీల అభివృద్ధి సమగ్రంగా అంచనా వేసేందుకు పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ పై అవగాహన అవసరం. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 19** పంచాయతీ అభివృద్ధి సూచిక ( పి ఎ ఐ 2.0)లో పేర్కొన్న అంశాలపై గురువారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు , మండల పంచాయతీ అధికారులు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ అడ్వాన్స్మెంట్ ఇండెక్స్ అనేది కేవలం ఒక ర్యాంకింగ్ సూచిక కాదని, గ్రామీణ అభివృద్ధిని మలుపుతిప్పే ఒక ప్రణాళికాత్మక మార్గదర్శక పద్ధతి. ఈ సూచిక ద్వారా గ్రామ పంచాయతీల ప్రదర్శనను వివిధ పారామీటర్లలో అంచనా వేయవచ్చు. విద్య, ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పర్యావరణం డిజిటల్ లావాదేవీలు, మహిళా భాగస్వామ్యం వంటి విభిన్న అంశాల్లో పంచాయతీల స్థితిగతులు అర్థమవుతాయి అని పేర్కొన్నారు. కాబట్టి అందరు అధికారులు జాగ్రత్త వహించాలని సూచించారు .అనంతరం కలెక్టర్ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పోస్టర్లను ఆవిష్కరించి అన్ని మండలాలకు ఈ సర్వే ను అన్ని పంచాయతీలు మరియు గ్రామాలలో విస్తీర్ణంగా ప్రచారం చేయాలని మరియు సిటిజన్ ఫీడ్బ్యాక్ మొబైల్ యాప్ ద్వారా ఇవ్వాలని కోరినారు. వరదల పట్ల అందరూ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఆపద సమయంలో అవసరమైన టార్చ్ లైట్లు, రోప్లు అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. రైతులకు మునగ సాగు, ఫామ్ పౌండ్స్ నిర్మాణం, అజోల్ల పెంపకం తదితరు వాటి పైన అవగాహన కల్పించాలని సూచించారు. ఈ శిక్షణలో గ్రామీణాభివృద్ధికి సంబంధించి తొమ్మిది ప్రధాన అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. పేదరికం లేని మరియు మెరుగైన జీవనోపాధి పంచాయతీ, ఆరోగ్యకరమైన పంచాయితీ, బాలల స్నేహపూర్వక పంచాయతీ, తగినంత నీరు ఉన్న పంచాయతి, క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ,పంచాయతీలలో స్వయం సమృద్ధి మౌలిక సదుపాయాలు,సామాజికంగా న్యాయం మరియు సామాజికంగా భద్రత కలిగిన పంచాయతీ, సుపరిపాలనతో పంచాయతీ, మహిళా అనుకూల పంచాయతీ లపై గ్రామ స్థాయిలో మొత్తం 147 సూచికలు (బైనరీ %-% 65, న్యూమరిక్ %-% 82)పై శిక్షణ శిక్షణ ద్వారా అధికారులకు పంచాయతీ అభివృద్ధి సూచిక అమలు విధానాలపై అవగాహన కల్పించారు. జాతీయ స్థాయిలో మన జిల్లా గ్రామాలు ముందంజలో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి , జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, జిల్లా అధికారులుఅన్ని మండలాల ఏం పి డి ఓ లు, ఎంపీఓలు, ఏపీవోలు మరియు ప్రతి మండలం నుంచి ఇద్దరు పంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**తొలి సమయం వరంగల్ జూన్ 19**



హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం పరిశీలించారు ఇటీవల హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన స్నేహ శబరీష్ జిల్లా కలెక్టరేట్ లోని పరిపాలన విభాగం, డీ, ఇ సెక్షన్లతోపాటు ఎలక్షన్ సెల్, మినీ కాన్ఫరెన్స్ హాల్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, చైల్డ్ కేర్ సెంటర్, రికార్డు రూమ్, ఎన్ఐసి, వీడియో కాన్ఫరెన్స్ హాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి అధికారులను కలెక్టర్ పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, కలెక్టరేట్ ఏవో గౌరీ శంకర్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## అక్రమ విద్యుత్ కనెక్షన్ల తొలగించిన లైన్ మెన్ కు బెదిరింపు



**బచ్చన్నపేట జూన్ 19 తొలి సమయం న్యూస్**

లైన్ మెన్ భగవాన్ రెడ్డి ద్విచక్ర వాహన తాళం చెవిని తీస్కొని వెళ్లిన అక్రమ విద్యుత్ వివినియోగదారుడుబచ్చన్నపేట మండలం కొన్నే గ్రామ శివారు ప్రాంతంలో నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన మంగోలు శ్రీకాంత్ తన వ్యవసాయ భూమిలో ఉన్న విద్యుత్ పరిమిషన్ లకు మించి అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా బోర్ మోటార్లు వినియోగిస్తుండగా లైన్మెన్ భగవాన్ రెడ్డి ఇది ప్రమాదకరం అని చట్ట విరుద్ధం అని పలుసార్లు హెచ్చరించారు. సదరు రైతు పట్టించుకోకపోగా ఏం చేసుకుంటావో చేసుకో అని వారించారు. గురువారం రోజు ఉన్నత స్థాయి అధికారుల సూచన మేరకు విద్యుత్ కనెక్షన్లు తొలగించడం జరిగింది. సదరు రైతు లైన్మెన్ భగవాన్ రెడ్డి తో వాగ్వాదానికి దిగి, దుర్భాషలాలతో ద్విచక్ర వాహన తాళం చెవిని తీసుకొని వెళ్ళిపోయాడు. ఈ సందర్భంగా లైన్మెన్ భగవాన్ రెడ్డి బచ్చన్నపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## బచ్చన్నపేటలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**బచ్చన్నపేట జూన్ 19 తొలి సమయం న్యూస్**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఆర్టీసీ తొలి ఉమెన్ డ్రైవర్ సరిత ఎంతోమందికి ఆదర్శం

### ఘనంగా సన్మానించిన మంత్రి సురేఖ



**తొలి సమయం వరంగల్ జూన్ 19**

తెలంగాణ ఆర్టీసీలో తొలి మహిళా బస్ డ్రైవర్గా చేరిన సరిత, ఈ దేశంలోని ఎంతోమంది మహిళలకు ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గురువారం డ్రైవర్ సరిత, మంత్రి సురేఖను వారి జూబ్లీహిల్స్ నివాసంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా సరితను శాలువాతో మంత్రి ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మరింత రాణించాలని మంత్రి అభిలాషించారు. ఈ నేపథ్యంలో సరిత తన కుటుంబ సమస్యలు మంత్రి సురేఖకు నివేదించగా, ఎటువంటి సమస్యలున్నా తనను సంప్రదించాలని సూచించగా, ఆమె మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## తెలంగాణ గేయ ముద్దు బిడ్డ గద్దర్ కూతురు వెన్నెల మంత్రి సురేఖ తో కలిశారు



**తొలి సమయం వరంగల్ జూన్ 19**

యుద్ధ నౌక, తెలంగాణ ముద్దుబిడ్డ గద్దర్ కూతురు వెన్నెల అటవీ,పర్యావరణ ,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు .ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథిగా విజయవంతంగా ముందుకు సాగుతున్న వెన్నెలకి మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలిపారు.

## వైద్య విధాన పరిషత్ సిబ్బందిని అభినందించిన

## రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

### వైద్య సిబ్బంది సేవలకు ప్రశంసలు - మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపు



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 19**

జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి సిబ్బంది అద్భుతంగా సేవలను అందిస్తున్నారని రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ,జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తెలిపారు. మారుమూల ప్రాంతాలైన కూడా అంకిత భావం తో పని చేసి ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వారి సేవలను కొనియాడారు. ఈ రోజు పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన రాష్ట్ర టీవీవీపీ కమిషనర్ డా అజయ్ కుమార్ ఆసుపాత్రులలో అన్ని వార్డులను,ఓపి రూమ్స్, డయాలసిస్ వార్డ్, ఆపరేషన్ థియేటర్,ఫార్మసి స్టోర్ లను చూసి రోగులతో ఆసుపత్రిలో అందుతున్న సేవలను రోగులను అడిగి తెలుసుకున్నారు. యాభై పడకల ఆసుపత్రి అయినప్పటికీ వంద పడకల ఆసుపత్రి స్థాయి లో సేవలందిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ తో కలిసి పాల్వంచ పట్టణం లో ఒక ఫంక్షన్ హాల్ లో జిల్లాలోని భద్రాచలం,చర్ల,అశ్వారావుపేట , బుర్గంపాడుమణుగూరు, ఇల్లందుప్రభుత్వ ఆసుపత్రులలో ఉత్తమ సేవలందించిన వైద్య సిబ్బంది కి ప్రశంస పత్రాలు అందించారు. ముందుగా చికిత్స పొంది ఆరోగ్యంగా ఉన్న వారీ నుండి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సిబ్బంది మరింత బాధ్యతగా అంకిత భావం తో రోగులకు సేవ చేయాలని పిలుపిచ్చారు.జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ వైద్య వృత్తి ఎంతో పవిత్ర మైనది అని ఆ వృత్తి లో వైద్య సిబ్బంది కు మాత్రమేప్రాణాలు నిలబెట్టే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా సేవలు అందించాలన్నారు. జిల్లాలోని అన్ని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో సూపరిం టెంట్లు,ఇతర వైద్య సిబ్బంది చాలా కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డా రవి బాబు,జిల్లాలోని వైద్య విధాన పరిషత్సూపరిం టెండెంట్లు,నర్సింగ్ ,పారామెడికల్ ,సానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గండుగులపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట

### ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే జారె - జిల్లా విద్యాశాఖధికారి చలపతి రాజు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం జూన్ 19**

దమ్మపేట మండలం గండుగులపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలలో ప్రతి విద్యార్థి చదువుకునేలా ప్రోత్సహిస్తూ రాష్ట్రప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం కల్పిస్తున్న వసతులను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు కార్యక్రమంలో భాగంగా బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సౌజన్యంతో పాఠశాలకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆట వస్తువులు కంప్యూటర్లుఅందించారు విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం కోసం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వనున్నామని సంస్థ సభ్యులు సూర్య,నాగరాజు, తెలిపారు పేద మధ్యతరగతి విద్యార్థులకు చేయూతనందించాలని కృషి చేస్తున్న బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ సభ్యులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు అనంతరం మాట్లాడుతూ తన పదవీకాలంలో ప్రతి వ్యవస్థలో మార్పులు తీసుకొస్తానని విద్యా వైద్యం వ్యవసాయంతో పాటు అన్ని రంగాలలో అశ్వారావుపేట నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానని తెలిపారు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో దీటుగా అన్ని అంశాలలో ప్రతిగావంతులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యా యులకు సూచించారు విద్యార్థులలో ముఖ్యంగా సెల్ ఫోన్ వినియోగం హెయిర్ కటింగ్ డ్రస్సింగ్ తదితర విషయాలలో వచ్చే మార్పులను గమనించి జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులకు సూచించారు యువత ఇటీవల చెడు మార్గాల వైపు వెళుతున్న తరుణంలో వారిపై ప్రత్యేక నిఘా ఉంచి



అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డికి సూచించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ కీసరి లక్ష్మి పలు పాఠశాలల ఉపాధ్యా యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులుగా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక



**జనగామ, జూన్19 తొలి సమయం న్యూస్**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షులు గా నీల నరేష్ బాబు ఏకగ్రీవ ఎన్నిక అయినట్లు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య తెలిపారు. గురువారం పట్టణంలోని గాయత్రి గార్డెన్స్ లో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జనగామ జిల్లా ద్వితీయ మహాసభ జరుగగా ఈ కార్యక్రమానికి మామిడి సోమయ్య హాజరై జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ జిల్లా కమిటీ లో జిల్లా కార్యదర్శి చింతకింద కృషమూర్తి,కోశాధికారి కూచన సుప్రీం, జిల్లా ఉపాధ్యక్షులుగా చింతల మధు కృష్ణ, గంగార బోయిన జానకిరాములు, నాసాగోని శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా భాగిర్తి నరేష్,బాలయ్య, వేముల నర్సింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా వల్లాల జగన్,నరాబోయిన గోపాల్, ఎనమల్ల సత్యనారాయణ,జాతీయ కౌన్సిల్ సబ్యులుగా గూడూరు లెనిన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఐ ఎఫ్ డబ్ల్యూ జె జాతీయ కార్యదర్శి పులిపల్పుల ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వల్లాల జగన్,విజయ్ కుమార్ ,కరీంనగర్ కార్యదర్శి బాబురావు జిల్లా జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులకు ఆదేశించారు

**తొలి సమయం వరంగల్ జూన్ 17**

ఈ నెల 21వ తేదీన జరిగేఅంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో ఈనెల 24, 21వ తేదీలలో ఓ సిటీ స్టేడియం నందు నిర్వహించబోతున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ కుఈ నెల 21వ తేదీన జరిగేఅంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లపై సమీక్షించారు. కార్యక్రమ నిర్వహణ లో చేపట్టవలసిన బాధ్యతలను, పాల్గొనే వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా అంతర్జాతీయ యోగాకు సంబంధించిన పోస్టర్, జిల్లా స్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్స్ పోస్టర్లనుకలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డివై ఎస్ ఓ సత్యవాణి, డిఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు,డీఈఓ జ్ఞానేశ్వర్, పురావస్తు శాఖ కంజర్వేషన్ అసిస్టెంట్ నవీన్, ఎన్ వై కె కోఆర్డినేటర్ అన్వేష్, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శ్రీధర్, జిల్లాకు సంబంధించిన సీనియర్ యోగ శిక్షకులు



తదితరులు పాల్గొన్నారు.

## గంటా శేషగిరి రావు ఇటీవల మరణించగా వారి చిత్రపటానికి

## కొండా మురళీధర్ రావు పూలమాలవేసి,నివాళులర్పించారు



**తొలి సమయం వరంగల్ జూన్ 19**

గీసుకొండ మండలంలో ని మరియాపురం గ్రామానికి చెందిన కొండా వీరాభిమాని గంటా శేషగిరి రావు ఇటీవల మరణించగా ఆ విషయం తెలుసుకున్న కొండా మురళీధర్ రావు మాజీ ఎమ్మెల్సీ ఈరోజు వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**తొలి సమయం వరంగల్ జూన్ 19**

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు.ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే నాయిని,రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత,ఎంపీ శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను గురువారం రోజు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు .యువజన కాంగ్రెస్ శ్వేత ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దానం శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర మీడియా,కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.స్థానిక ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు .తలసేమియా వ్యాధితో బాధపడుతున్న వారికి రాహుల్ గాంధీ జన్మదినం ఓ మంచి కార్యక్రమం కావాలని ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. దాతలకు సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వతంత్ర దేశం నుంచి నేటి వరకు ఈ దేశం కోసం ప్రాణత్యాగాలు చేస్తున్న ఏకైక కుటుంబమని, రాహుల్ గాంధీ అట్టడుగు వర్గాలకు అండగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేపట్టిన రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన రేషన్ కార్డులు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి ఎన్నో పథకాలతో నేడు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుం దన్నారు.ఈ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ

**జిల్లాలో 1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల రైతు భరోసా నిధులు జమ**

**ప్రభుత్వం విడుదల చేసిన రైతు భరోసా నిధులతో రైతుల్లో ఆనందం**

**తొలి సమయం వరంగల్ జూన్ 19**

రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న ప్రాధాన్యత మరోసారి రైతు భరోసా నిధుల విడుదలతో వెల్లడైంది. 2025 వానాకాలం లో సాగుకు సిద్ధమవుతున్న ఈ సమయంలో రైతులకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచేలా ప్రభుత్వం రైతు భరోసా నిధులను జమ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిధుల ద్వారా విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలకు సంబంధించి రైతులకు మద్దతు లభించనుండటంతో, చాలా మంది రైతులు ముందుగానే అవసరమైన వ్యవసాయ సామాగ్రిని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ విధంగా సాగుకు ముందు పెట్టుబడి సాయంగా రైతులకు రైతు భరోసా నిధులు అందడం ఎంతో మేలు జరుగుతుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.రైతు భరోసా నిధుల విడుదల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. సాగులో జాప్యం కాకుండా సకాలంలో సహాయం అందించడం అభినందనీయమని రైతులు పేర్కొన్నారు. రైతు అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కొనసాగిస్తున్న చర్యలు భవిష్యత్తులో వ్యవసాయాన్ని మరింత స్థిరంగా, లాభదాయకంగా మార్చనున్నాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లాలో 2025 సంవత్సరం వానాకాలం సీజన్ కు గానూ ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయడం సోమవారం నుంచి ప్రారంభించింది. ఎకరానికి సంవత్సరం కు 12 వేల రూ. ల చొప్పున వానాకాలం 2025 సీజన్ కు 6 వేల రూ ల చొప్పున రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేయడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటి వరకు జూన్ 19 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు1,41,727 మంది రైతుల ఖాతాల్లో రూ.119 కోట్ల 42 లక్షల నిధులు విజయవంతంగా జమయ్యాయని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ తెలిపారు. వానాకాలం 2025 రైతు భరోసా నిధుల పంపిణీపై మండలాల వారీగా వివరాలు జూన్ 19 ఉదయం 10 గంటల వరకు జిల్లాలో వానాకాలం 2025కు సంబంధించిన రైతు భరోసా నిధుల పంపిణీ విజయవంతంగా కొనసాగుతోంది. మొత్తం 13 మండలాల నుంచి 1,65,184 మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందేందుకు అర్హులుగా గుర్తించబడ్డారు. ఇందుకోసం 166 కోట్ల 45 లక్షల రూపాయల నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడానికి చర్యలు తీసుకోగా, అందులో 148 కోట్ల 65 లక్షల 11 వేల 141 రూపాయలు ఖజానా ద్వారా పంపిణీకి సంబంధించి నమోదయ్యారు. కాగా ఇప్పటి వరకు 1,41,727 మంది రైతులకు 119 కోట్ల 42 లక్షల రూపాయల నిధులు విజయవంతంగా జమయ్యాయి.ఈ కార్యక్రమం రైతు సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు నిదర్శనమని, వ్యవసాయ అధికారులు మరియు బ్యాంకర్లు సమన్వయంతో ఈ పంపిణీ సమర్థవంతంగా కొనసాగుతోందని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. చెన్నారావుపేట మండలంలో 10,286 మంది రైతులకు 8 కోట్ల 81 లక్షల రూ.లు, దుగ్గొండి మండలంలో 13,491 మంది రైతులకు 10 కోట్ల 81 లక్షల రూ.లు, ఖానాపూర్ మండలంలో 8072 మంది రైతులకు 7 కోట్ల 2 లక్షలు, నల్లబెల్లి మండలంలో 12,213 మంది రైతులకు 10 కోట్ల 68 లక్షల రూ.లు, నర్సంపేట మండలంలో




11,275 మంది రైతులకు 8 కోట్ల 16 లక్షల రూ.లు, నెక్కొండ మండలంలో 13,538 మంది రైతులకు 11 కోట్ల 85 లక్షల రూ.లు, గీసుగొండ మండలంలో 11,850 మంది రైతులకు 9 కోట్ల 58 లక్షల రూ.లు, ఖిలా వరంగల్ మండలంలో 4355 మంది రైతులకు 2 కోట్ల 81 లక్షల రూ.లు, పర్వతగిరి మండలంలో 12,487 మంది రైతులకు 11 కోట్ల 6 లక్షల రూ.లు, రాయపర్తి మండలంలో 16,644 మంది రైతులకు 15 కోట్ల 61 లక్షల రూ.లు, సంగె%శీ% మండలంలో 13,562 మంది రైతులకు 11 కోట్ల 49 లక్షల రూ.లు, వరంగల్ మండలంలో 1565 మంది రైతులకు 1 కోట్ల 41 10 లక్షల రూ.లు, వర్ధన్నపేట మండలంలో 12,049 మంది రైతులకు 10 కోట్ల 43 లక్షల రూ.ల రైతు భరోసా నిధులు వారి ఖాతాలలో జమ కావడం జరిగిందని ఆమె తెలిపారు.ప్రారంభంలోనే పెట్టుబడి సాయం కింద ప్రభుత్వం అందజేసిన ఈ నగదును జిల్లాలను రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలుకు వాడుకొని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి

**మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించాలి**

**ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి- ఐద్వా భద్రాచలం పట్టణ విస్తృత స్థాయి సమావేశం**




**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూన్ 19**

దేశంలో రాష్ట్రంలో రోజురోజుకీ మహిళలపై దాడులు అంతకంతకు పెరిగిపోతున్నాయని మహిళా రక్షణ కోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి యువతులపై మహిళలపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక చంద్రరావు భవనంలో ఐద్వా సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అధ్యక్షతన జరిగిన భద్రాచలం పట్టణ విస్తృతస్థాయి జనరల్ బాడీ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మోదీ అధికారం చేపట్టాక మహిళలను వంటింటికే పరిమితం చేయాలన్న విధానాలతో ముందుకెళు తున్నారని ఆరోపించారు. మనువాదాన్ని ముందుకు తీసుకొస్తూ మహిళా హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కేంద్రంతో పాటు తెలుగు రాష్ట్రాలలో కూడా మహిళలపై దాడులు వివక్షత రోజురోజుకి పెరిగిపోతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోని మహిళను చెట్టు కట్టేసి దాడి చేసిన సంఘటన చోటుచేసుకుందని గుర్తు చేశారు. మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. మహిళా సమస్యలపై పోరాటాలను ఉధృతం చేసేందుకు సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. పట్టణ వ్యాప్తంగా అన్ని వార్డులలో మహిళా కమిటీలను ఏర్పాటు చేయాలని చట్టాలపై అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పరచాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు జీవనజ్యోతి పట్టణ కార్యదర్శి సక్కుబాయి కనక శ్రీ ఎం సుబ్బలక్ష్మి జి నాగలక్ష్మి తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వరంగల్ ట్రాఫిక్ పోలీస్ పోచమ్మ మైదాన్ సర్కిల్లో వెహికల్ చెకింగ్ చేతుండగా



**తొలి సమయం వరంగల్ జూన్ 17**

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ వారు పోచమ్మ మైదానంలో వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక వ్యక్తి బైక్ నడుపుతూ వచ్చి దూరంగా బండి వదిలిపెట్టి పోయినాడు. అది గమనించిన హెడ్ కానిస్టేబుల్ రవి ఆ బండి దగ్గరకు వెళ్లి పరిశీలించగా బండి నెంబర్ %ూ03-జుఖ%-4074 ఫ్యాషన్ ప్లస్ బండి, అట్టి టూ వీలర్ను వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో పెట్టి, బండి డీటెయిల్స్ తెలుసుకోగా అట్టి బండి హనుమకొండ సమ్మె నగర్ కు చెందిన వైనాల రమేష్ ది అని తెలిసింది. అట్టి వ్యక్తికి ఫోన్ చేయగా మా ఇంటి ముందు తేదీ 28.05.2025 రోజున బండి పెట్టుకోగా రాత్రి సమయంలో ఎవరో దొంగలు దొంగిలించుకుపోయారు. హనుమకొండ పిఎస్ లో ఎఫ్ ఐ ఆర్ 294/2025 %ఖ/ూ 303(2) దీమీ% గా కేసు నమోదు అయిందని తెలిపినాడు. హెడ్ కానిస్టేబుల్ రవి, అట్టి బండి ఓనర్ రమేష్ కు బండి దొరికింది మా పిఎస్ లో ఉంది అని చెప్పగా, అట్టి ఓనర్ సమక్షంలో హనుమకొండ పోలీస్ వారికి అట్టి వెహికల్ ను అందజేయడం జరిగింది. టు వీలర్ దొరకడంలో చురుకైన పాత్ర వహించిన హెడ్ కానిస్టేబుల్ రవిని వరంగల్ ట్రాఫిక్ సిఐ రామకృష్ణ అభినందించినాడు.

## బిజెపి రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన సందర్భంగా



**తొలి సమయం వరంగల్ జూన్ 19**

బిజెపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు జన్మదిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బిజెపి పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రదీప్ అన్న యువసేన నాయకులు,అన్ని డివిజన్, దేశాయిపేట, పోచమ్మ మైదాన్, మండి బజార్ కాశిబుగ్గ, కొత్తవాడ, లేబర్ కాలనీ, ఓసిటి, గిర్మాజీపేట, బట్టల బజార్,కరీమాబాద్,ఖిలా వరంగల్,ఉర్సు,శంభునిపేట, రంగసాయిపేట ప్రాంతాలలో అన్నదానాలు, ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ, మున్సిపల్ సానిటైజేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ మరియు పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న ఎర్రబెల్లి ప్రదీప్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి వినీత్ రావు మరియు బిజెపి స్థానిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఓ సిటీలోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయంలో సుమారు 60 మంది పేద ప్రజలకు %చీజుజజ% ఎగ్ కార్ట్స్ ను పంపిణీ చేసిన ఎర్రబెల్లి రేణుక ప్రదీప్ రావు.

## సిలివేరి అనిల్ యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు కాంగ్రెస్ హయాంలోనే సొంతింటి కల సాధ్యమని తెలిపారు

**తొలి సమయం వరంగల్ జూన్ 19**



ఇందిరమ్మ ఇళ్లపై రచ్చ చేసే నాయకులకు సిగ్గుండాలి గత ప్రభుత్వ హయాంలో దళిత బంధు కార్పొరేషన్ లోన్స్ ఎవరికి ఇచ్చారో చెప్పాలి సొంత పార్టీ కార్యకర్తల దగ్గరే డబ్బులు తీసుకొని లబ్ధిదారుల ఎంపిక చేసిన నాయకులకు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో విమర్శించే అర్హత లేదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది అర్హుడైన బిఆర్ఎస్ కార్యకర్తలు కూడా జాబితాలో ఉన్నారన్న సంగతి గుర్తుంచుకోవాలి. ఇల్లు లేని అర్హత గల నిరుపేదల అందరికీ ఇల్లు ఇచ్చే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పనిచేస్తున్నారు. ఇదే ఎంపిక బి ఆర్ ఎస్ నాయకులయాంలో జరిగితే పైసలు ఇస్తేనే ఇల్లు అనే నినాదంతో పని చేసేవాళ్ళు. కాంగ్రెస్ హయాంలో నే ఇల్లు వస్తాయని ప్రజలు నమ్మకంతో ఉన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి విడుతల వారిగా ఇల్లు ఇస్తామని ప్రభుత్వం చెప్తున్నప్పటికీ బిఆర్ఎస్ నాయకులు ప్రజలలో గందరగోళం సృష్టించే ప్రయత్నం సిగ్గుమాలిన చర్య. ప్రజలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. రాబోయే రోజుల్లో నాలుగు విడతల్లో నియోజకవర్గానికి సుమారు ఇంకా 12 వేల ఇల్లు వస్తాయి. అందరికీ ఒకేసారి కేటాయించడం సాధ్యం కాదు కాబట్టి వేచి ఉండాలి, గత పది సంవత్సరాల లో అన్యాయానికి గురైన ప్రతి ఒక్కరూ కారు పార్టీ కారు కూతలని తిప్పి కొట్టాలి. అని సిలివేరి అనిల్ యువజన కాంగ్రెస్ కొండా యువసేన నాయకులు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్


# తిరుగుబాటు బావుట

### పదివేల కోట్లు ప్రభుత్వభూమిని ప్రైవేట్ కాంట్రాక్టర్ కబ్జాకు సహకరించారని హైకోర్ట్ లో పిల్

**"కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయా! సీఎం రేవంత్ రెడ్డి స్పీడుకు కళ్లెం వేసే ఇంకో వర్గం అదును కోసం చూస్తోందా, కాంగ్రెస్ లో కూడా మా శ్రేయోభిలాషులు ఉన్నారంటూ ఇటీవల పదేపదే కెసిఆర్ లీకులు ఇస్తున్న మాటలు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయా! కాంగ్రెస్ లో కూడా టీ ఆర్ఎస్ కోవర్టులు ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డికూడా అంచనాకు వచ్చారా! కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా రగిలి రగిలి సెగలై అసమ్మతి ఇప్పుడు విస్పోటనమై పేలుతోందా, అంటే జరిగే రాజకీయ సమీకరణాలను, పరిణామాలను గమనిస్తే పక్కా నిజమే అని తెలుస్తోంది.**

**తొలి సమయం**
**మహబూబాబాద్ జూన్ 19:**
కాంగ్రెస్ లో గ్రూపు రాజకీయాలు నడుస్తున్నాయా! సీఎం రేవంత్ రెడ్డి స్పీడుకు కళ్లెంవేసే ఇంకో వర్గం కాంగ్రెస్ లోనే ఉంటూ అదును కోసం చూస్తోందా! కాంగ్రెస్ లో కూడా మా శ్రేయోభిలాషులు ఉన్నారంటూ అధికారం కోల్పోయిన తొలినాళ్ళలో పదేపదే కెసిఆర్ లీకులు ఇస్తున్న మాటలు ఇప్పుడు కార్యరూపం దాలుస్తున్నాయా! కాంగ్రెస్ లో కూడా టీ ఆర్ఎస్ కోవర్టులు ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డికూడా అంచనాకు వచ్చారా! కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా రగిలి రగిలి సెగలై అసమ్మతి ఇప్పుడు విస్పోటనమై పేలుతోందా, అంటే జరిగే రాజకీయ సమీకరణాలను, పరిణామాలను గమనిస్తే పక్కా నిజమే అని తెలుస్తోంది వివరాల్లోకి వెళితే .. రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి ఖాజాగూడ చెరువు కు కొత్త చెరువు అని పేరు మార్చారు. చెరువు సర్వే నెంబరు 5, 64ఎకురాలు, అందులో 27ఎకురాల 18గుంటలు పెద్ద కాంట్రాక్టర్ కబ్జా చేసారు, అందుకు పరోక్షంగా రేవంత్ రెడ్డి సహకరించారని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ తిరుగుబాటు బావుట ఎత్తుతూ హైకోర్టులో పిల్ వేశారు , ఎమ్మెల్యే మురళి నాయక్ తో పాటు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ లు ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) వేయడం లో పాల్గొన్నారు. ఆ చెరువు భూమివిలువ పదివేల కోట్లు ఉంటుందని, అది పూర్తిగా చెరువు ఎఫ్ టి ఎల్ జోన్ లో ఉంటుందని ఆరోపించారు. హైడ్రాకు ఈ విషయం ఎందుకు కానరాకుండా పోతుంది అని ప్రశ్నించారు. కాలేశ్వరం అవినీతిపై







ఘోష్ కమిషన్ విచారణ, కేటీఆర్ ఈ కార్ రేస్ ఏసీబీ విచారణ, భారతదేశంలోనే ప్రకంపనలు సృష్టిస్తున్న కెసిఆర్, కేటీఆర్ వాళ్ళ సామాజిక వర్గానికి చెందిన పోలీస్ అధికారులపై సిట్ విచారణ జరుగుతున్న సందర్భంలోనే సొంత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి అక్రమాలు అవినీతి పై హైకోర్టులో పిల్ వేస్తూ తిరుగుబాటు బావుట ఎగిరేయడం సర్వత్ర ఆసక్తిని రేపుతోంది

# ప్రభుత్వ సొమ్ముతో భోజనం చేసి అబద్ధపు హామీలు..



### మంత్రి పొంగులేటి

**తుర్కపల్లి :** మాజీ సీఎం కేసీఆర్ వాసాలమర్రి గ్రామంలో ప్రభుత్వ సొమ్ముతో భోజనం చేసి, గ్రామస్తులకు అబద్ధపు హామీలు ఇచ్చి, తన స్వార్ధ రాజకీయంతో గ్రామస్తులు అందరిని మోసం చేసి వాసాలమర్రిని ఆగం ఆగం చేశారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని 227 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మంత్రికి ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం గతంలో మాజీ సీఎం కేసీఆర్ తో కలిసి భోజనం చేసిన ఆకుల ఆగవ్వకు ఇందిరమ్మ ఇంటి మొదటి ప్రొసీడింగ్ పత్రాన్ని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఆమెకు ఇంటిని నిర్మించుకోవడానికి లక్ష రూపాయలను స్థానిక ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 6న సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా వాసాలమర్రిని అభివృద్ధి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. మాజీ సీఎం కేసీఆర్ దత్తత తీసుకుని ఆగం చేసిన వాసాలమర్రిని అభివృద్ధి చేద్దామని రేవంత్ రెడ్డి చెప్పినట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే వాసాలమర్రి గ్రామంలో పేదోడి చిరకాల కోరిక అయిన సొంతింటి కల సాకారం చేశామన్నారు. కేసీఆర్ ఆగం చేసిన వాసాలమర్రిని రేవంత్ ఆదుకుంటున్నాడని చెప్పారు. ఆగవ్వకు అన్నం పెట్టి వాసాలమర్రిని రోల్ మోడల్ గా చేస్తా అని కేసీఆర్ మాటిచ్చి ఆగం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బొమ్మలు చూపించుకుని ఓట్లు వేయించుకున్నాడే తప్ప ఒక్క ఇల్లు కూడా కట్టించలేదని విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ రూ. 8.19 లక్షల కోట్లు అప్పు చేశాడని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల రూ. 6500 కోట్లు అసలు, వడ్డీ కడుతుందని చెప్పారు. ఆర్థిక భారం మీద పడుతున్న భరిస్తూ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుకుంటూ పోతున్నామన్నారు. గ్యాస్, కరెంటు, ఉచిత ఆర్టీసీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ, పేదోడికి సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామన్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్ ఎందుకు ఇవన్నీ చేయలేకపోయాడని ప్రశ్నించారు. ఇందిరమ్మ ప్రభుత్వమంటేనే ఇందిరమ్మ ఇండ్లని, పేదోడి కలను నిజం చేయడం కోసం ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తున్నామన్నారు. రూ.22 వేల 500 కోట్లతో రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తున్నామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయినా పేదోడి కలను నెరవేర్చుతున్నామని చెప్పారు. ధరణితో ఇబ్బంది పడ్డ రైతులను ఆదుకోవడం కోసం భూభారతి చట్టం తెచ్చామని అన్నారు. ధరణి తెచ్చిన కేసీఆర్ భూములను ఖతం చేసిందని చెప్పారు. భూసమస్యల పరిష్కారం కోసం అధికారులే ఊర్లలోకి వచ్చి సమస్యలు తీర్చుతున్నామని, భూభారతి చట్టం ప్రతి సమస్యకు పరిష్కారం చూపిస్తుందన్నారు. ఆగస్టు లోపు భూసమస్యలు మొత్తం పరిష్కరిస్తామని, పేదోడి కష్టాలను తీర్చడానికి కృషి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని, ఆలస్యమైనా ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతామని హామీ ఇచ్చారు. తప్పును ఒప్పుగా.. ఒప్పును తప్పుగా చేసి పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన కేసీఆర్.. మళ్లీ ప్రజలకు నమ్మించి మోసం చేయడానికి పన్నాగాలు పన్నుతున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో సర్వేయర్ల వ్యవస్థను భలోపేతం చేయడానికి లైసెన్స్ డ్ ఆరు వెల సర్వేయర్లను తీసుకువస్తున్నామన్నారు.

**కేసీఆర్ వల్లకాడు చేసిన వాసాలమర్రిని బాగు చేస్తాం.. బీర్ల అయిలయ్య**

కేసీఆర్ దత్తత గ్రామమైన వాసాలమర్రిని ఆయన వల్లకాడు చేశాడని, ఆ గ్రామాన్ని బాగు చేస్తామని బీర్ల అయిలయ్య అన్నారు. వాసాలమర్రి ప్రజలకు కేసీఆర్ చేసిన గాయాలకు సీఎం రేవంత్ రెడ్డి అయింట్ మెంట్ పెడుతున్నారని, ఫాం హౌస్ కు రోడ్డు కోసం వాసాలమర్రిని కేసీఆర్ వల్లకాడు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు.వాసాలమర్రి మాదిరిగానే తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేశాడని, వాసాలమర్రిని ఆదుకుంటానని తిర్మలాపూర్ కు వచ్చినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి ఇవాళ నిజం చేశాడని చెప్పారు.కేసీఆర్ తెచ్చిన ధరణితో రైతులు ఆగమయ్యారని, అందుకే భూభారతి చట్టాన్ని తెచ్చి రైతులకు చుట్టంగా మార్చిన ఘనుడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు.

### ప్రజా పిర్యాదులను క్షేత్రస్థాయిలో

## పరిశీలించి పరిష్కరించండి

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి :** ప్రజల నుండి అందిన పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక లో వచ్చిన సమస్యలను కమిషనర్ గురువారం కొర్లగుంట, సాయి విష్ణు లేఔట్, ఇఎస్ఐ హాస్పిటల్, తిరుమల బైపాస్ రోడ్డులోని ప్రాంతాలను అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిబంధనలను అతిక్రమించి ఎవరైనా నిర్మాణాలు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సాయి విష్ణు లేఔట్ లో నూతనంగా నిర్మించిన అపార్ట్మెంట్ లో అన్ని నిబంధనల మేరకు ఉన్నాయా అని మరో మారు పరిశీలించి నివేదిక ఇవ్వాలని ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ ఎస్ ఐ హాస్పిటల్ వద్ద మురుగు కాలువలోని చెత్తను వెంటనే తొలగించి, పారిశుద్ధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయా విభాగాల అధికారులు అందరూ వారి వారి పరిధిలోని ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అన్నారు. కమిషనర్ వెంట ఏసిపి మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

## పిల్లలతో సహ ఓ మహిళ ఆత్మహత్యయత్నం

**కాపాడిన సిద్దిపేట ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్**

**సన్మానించి నగదు పురస్కారం అందజేసిన పోలీస్ కమిషనర్**

**సిద్ధిపేట :** కుటుంబ కలహాల నేపథ్యంలో ఒక మహిళ పిల్లలతో సహ ఆత్మహత్యకు ప్రయత్నించింది. గమనించిన సిద్దిపేట ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ సదరు మహిళతో మాట్లాడి కాపాడారు. విషయం తెలుసుకున్న పోలీసులు కమిషనర్ డా అనురాధ రవిందర్ ను సన్మానించి నగదు పురస్కారం అందచేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. విధులు నిర్వహించే సమయంలో మన చుట్టూ పరిసర ప్రాంతాలలో ఏం జరుగుతుందో గమనిస్తూ ఉండాలని సూచించారు. బుధవారం నాడు సిద్దిపేటలోని కోటిలింగాల దేవాలయం ప్రాంతంలో నివాసం ఉండే చిట్టాపురం శ్యామల కుటుంబ కలహాలతో పిల్లలను తీసుకుని ఇంటి నుండి వెళ్ళింది. పిల్లలతో సహ ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్న శ్యామల సిద్ది పేటలోని పాత బస్టాండ్ వద్ద తిరుగు తుండగా ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ గమనించారు. వెంటనే ఆమె దగ్గరికి వెళ్లి వివరాలు కనుక్కున్నారు. సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కౌన్సిలింగ్ నిర్వహించారు. శ్యామల భర్త ఫోన్ నెంబర్ ఇస్తే పిలిపించి అతనికి అప్పగిస్తామని చెప్పారు. తన భర్త వద్దకు వెళ్లడానికి శ్యామల నిరాకరించింది. దీంతో సిద్దిపేట సఖి సెంటర్ వారికి ఫోన్ చేసి వారికి శ్యామలతో పాటు ఆమె పిల్లలు అప్పగించి కౌన్సిలింగ్ ఇప్పించి వారు ఎటువంటి అఘాయిత్యం చేసుకోకుండా కాపాడినందుకు అభినందించి సన్మానించి నగదు పురస్కారం అందజేయడం జరిగిందని తెలిపారు. విధి నిర్వహణ అంకితభావంతో విధులు నిర్వహించే వారికి డిపార్ట్మెంట్లో ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, రాష్ట్ర పోలీస్ సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ శ్రేణులను పరామర్శిస్తే తప్పా?

**వైఎస్ఆర్ సిపి పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి**

**అమరావతి జూన్ 19**



వైఎస్ఆర్ సిపి పార్టీ శ్రేణులను పరామర్శిస్తే తప్పా?, ఎందుకు ఇన్ని ఆంక్షలు? అని ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు. మొన్నటి పొదిలి పర్యటన లోనూ తనకు ఇబ్బందులు సృష్టించారని మండిపడ్డారు. గురువారం జగన్ మీడియాతో మాట్లాడారు. 40వేల మందిపై రాళ్లు వేసే ప్రయత్నం చేశారని, రైతులు సంయమనం పాటించారని, అయినా కేసులు పెట్టారని, రైతులను చూసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే భూస్థాపితం చేస్తారా? టాపిక్ డైవర్ట్ చేయడానికే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారని చురకలంటించారు. తప్పుడు స్టేట్‌మెంట్ ఇవ్వనని అన్నందుకు చెవిరెడ్డి గన్‌మెన్‌ను హింసించారని, ఆ గన్‌మెన్ స్వయంగా డిజిపి, రాష్ట్రపతికి లేఖలు రాయాల్సి వచ్చిందన్నారు. చెవిరెడ్డి కుమారుడిని కూడా ఈ కేసులో ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని, లిక్కర్ కేసులో సంవత్సరం నుంచి చెవిరెడ్డి భాస్కర్ పేరే లేదన్నారు.చంద్రగిరిలో ఎదురు ఉండకూడదనే చెవిరెడ్డిపై కేసులు పెట్టారని జగన్ ఆరోపణలు చేశారు. సడెన్‌గా గిరి అనే కానిస్టేబుల్‌ను తెరపైకి తీసుకొచ్చారని, ఇరికించాలనుకుంటే ఎవరినైనా ఇరికించొచ్చు న్నారు. లిక్కర్ కేసులో లేని ఆధారాలను తయారు చేస్తున్నారని ధ్వజమె త్తారు. పిన్నెల్లిపైనా తప్పుడు కేసులు పెట్టారని, నందిగం సురేష్‌పైనా కేసుల మీద కేసులు పెడుతున్నారని, వల్లభనేని వంశీని 60రోజులుగా జైలులో పెట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని బీహార్‌ను చేయడంలో చంద్రబాబుకు మించిన గొప్ప నాయకుడు ఎవరూ లేరని జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ఫ్యూలాంటి పరిస్థితుల మధ్య తన పర్యటన జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.